గౌరవనీయులైన న్యాయమూర్తి సి. వి. నాగార్జున రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ జి.శ్యామ్ ప్రసాద్

సివిల్ మిస్లేనియస్ అప్పీలు నెంబరు.376/2016

**తీర్పు:** (తీర్పు రాసి వెలువరించినవారు గౌరవనీయ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి)

వివేకవంతుడైన వరంగల్ 2వ అదనపు జిల్లా జడ్జి 14-03-2016న వెలువరించిన ఉమ్మడి ఉత్తర్వులలో ఐ.ఏ.నెంబరు.1536/2015 (ఓ.యస్.నెం.134/2015)కి సంబంధించిన మేరకు సవాలు చేస్తూ ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలైంది.

**2.** వరంగల్లోని హన్మకొండలోని కాకతీయ కాలనీలో 49.25 చదరపు అడుగుల విస్తీర్ణం గల మునిసిపల్ బేరింగ్ నెంబర్ 3-133/1 కలిగిన వాణిజ్య ప్రాంగణానికి (కమర్షియల్ కాంప్లెక్స్) సంబంధించి ప్రతివాదులతో 28.07.2015 న అప్పీలుదారుడు అమ్మకపు ఒప్పందం కుదుర్చుకున్నాడు.అయితే రిజిస్టరయిన విక్రయ దస్తావేజు అమలు పరచడానికి ప్రతివాదులు ముందుకు రాకపోవడంతో అప్పీలుదారు షరతుల ప్రకారం విక్రయ ఒప్పందం అమలు కోసం పైన ఉదహరించిన దావాను దాఖలు చేశాడు.అంతేకాదు, తన స్వాధీనంలోను అనుభవంలోను ఉన్న షెడ్యూలు ఆస్తిలో జోక్యం కలిగించుకోకుండా ప్రతివాదులను నిరోధించాల్సిందిగా అభ్యర్థిస్తూ పైన పేర్కొనబడిన ఐ.ఏ. కూడా దాఖలు చేశాడు.ప్రతివాదులు దిగువ కోర్టులో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్టులో కిరాయిదారునిగా షెడ్యూలు ఆస్తి తన అధీనంలో ఉందన్న అప్పీలుదారు

వాదనను తిరస్కరించారు.తన వాదనకు బలం చేకూర్చే విధంగా అప్పీలుదారు ఎలాంటి మౌఖిక సాక్ష్యం నివేదించలేదు.కాని, ఎగ్జిబిట్స్ పి.1 నుంచి పి7 వరకు దాఖలు చేశాడు. ప్రతివాదులు ఎగ్జిబిట్స్ ఆర్.1 నుంచి ఆర్.4 వరకు దాఖలు చేశారు.దిగువ కోర్టు లిఖిత సాక్ష్యాన్ని మదింపు చేసి పైన చెప్పబడిన ఇంజంక్షన్ కోసం దాఖలు చేసిన ఐ.ఏ.ను కొట్టివేసింది, షెడ్యూలు ఆస్తి అప్పీలు దారు స్వాధీనంలో లేదన్న నిర్ణయాన్ని కనుగొన్నారు. ఎగ్జిబిట్స్ పి.1 నుంచి పి.7 సాక్షి పత్రాల స్వభావం పరిశీలించగా వీటిలో ఏవీ కూడా షెడ్యూలు ఆస్తి అప్పీలుదారు అధీనంలో ఉన్నట్టు ధృవీకరించడం లేదు.అమ్మకపు దస్తావేజులోని అంశాలు కూడా షెడ్యూలు ఆస్తి ఒక ఆరోపిత కిరాయిదారునిగా అప్పీలుదారుని స్వాధీనంలో ఉన్నట్టుగా స్థాయిని ప్రతిబింబించుట లేదు.ఈ అంశాల నేపధ్యంలో, షెడ్యూలు ఆస్తి అప్పీలుదారుని స్వాధీనంలో లేదని అందువల్ల అభ్యర్ధించినట్లుగా అతను ఇంజంక్షన్ ఉత్తర్వులకు అర్హుడు కాదన్న అభిప్రాయం దిగువ కోర్టుకి కలగడం సమర్ధనీయమే.

3. పైన పేర్కొన్న వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని, ఒ. ఎస్. నెం. 134/2015 లోని ఐ. ఎ. నెం. 1536/2015 ను కోర్టు కొట్టివేసిన మేరకు దిగువ కోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోవడానికి మాకు ఎటువంటి కారణం కనిపించడం లేదు.

4. తదనుసారంగా, సివిల్ మిస్లేనియస్ అప్పీలు కొట్టివేయడమైనది.

5. అప్పీలు కొట్టివేయబడినందున, మధ్యంతర ఉత్తర్వుల కోసం అప్పీలుదారు దాఖలు చేసిన సి.యం.ఏ.యం.పి. నెం.739/2016 నిష్ఫలమైనదిగా పరిగణిస్తూ కొట్టివేయడమైనది.

నాగార్జున రెడ్డి, న్యాయమూర్తి.

శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి.

తేదీ: 27 జూలై,2016